జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
15-10-2025


## తెలంగాణ రైజింగ్ విజన్ -2047

# సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ యం హనుమంత రావు




**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**
తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, QR కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana .gov.in/telanganarisingఅనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు..




యుఎన్‌జిఏ 2050 (80)లో సత్తా చాటిన భారత బెస్ట్ పార్లమెంటేరియన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి అంతేగాక చామలను ఘనంగా హారిస్బర్గ్ తెలుగు అసోసియేషన్ (హెచ్‌టిఏ : యుఎస్ఏ) సన్మాన కార్యక్రమంలో పాల్గొని, యుఎన్‌లో పీస్ కీపింగ్, గ్లోబల్ లీడర్ షిప్ ఇమేజ్ తదితర అంశాలలో సత్తా చాటి భారతదేశానికి తిరిగి వస్తున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అంతే గాక యు ఏన్‌లో వివిధ దేశాలకు చెందిన ఉన్నత అధికార బృందంతో యు.ఎస్ సైడ్ లైన్స్, గ్లోబుల్ సేవ్ మీటింగ్స్, జి 24 మీటింగ్, బ్రిక్స్ ఎఫ్ఎం మీటింగ్, ఈ యు ఇన్ ఫార్మల్ మీటింగ్లలో యాక్టివ్‌గా పాల్గొని భారత దేశ కీర్తి ప్రతిష్టలను యునైటెడ్ నేషన్ లో చాటారు.

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆలూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి శ్రీనీత్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీనీత్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ తెలిపారు. ఇటీవల పాత కలెక్టర్ గ్రౌండ్ లో జరిగిన అండర్ 14 ఇయర్ సబ్ జూనియర్ కబడ్డీ విభాగంలో ఆలూరు పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న శ్రీనిత్ ఆ టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాలకు ఎంపికయ్యాడన్నారు. ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ కబడ్డీ విభాగంలో శ్రీనిత్ పాల్గొని రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపిక కావడం విశేషం. రాష్ట్రస్థాయి కబడ్డీ కిఎంపికైన శ్రీనిత్ 16వ తేదీ నుంచి సంగారెడ్డిలో జరిగే సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్లో ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన ఆలూరు మండల విద్యాశాఖ అధికారి, ఆలూరు పాఠశాల హెచ్‌ఎం నరేందర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ ను అభినందించారుఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని, భవిష్యత్తులో ఇలాంటి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్వత్ అహ్మద్ వీరిని అభినందించారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ వీడికి సభ్యులు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ ను,కబడ్డీలో మంచి ప్రతిభ కనబరిచిన శ్రీనిత్ ను అభినందించారు.

## తుమ్మ పిచ్చిరెడ్డి, భౌతికాయాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన రమేష్ రెడ్డి

**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, టైమ్స్ ఆఫ్ వార్త :**



ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామ మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ వెంకట్ రెడ్డి సోదరుడు తుమ్మ పిచ్చి రెడ్డి తెల్లవారుజామున మరణించగా ఈరోజు ఉదయం మండల పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి గ్రామానికి చెందిన ఇతర నాయకులతో కలిసి పిచ్చి రెడ్డి నివాసంలో ఆయన భౌతికాయాన్నికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం తెలియజేశారు.

## 'నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాల్సిందే'..

### సీఎం నితీశ్ ఇంటిముందు జేడీయూ ఎమ్మెల్యే బైఠాయింపు..

బీహార్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ లో కోలాహలం నెలకొన్నది. అధికార, ప్రతిపక్ష కూటమిలు సీట్ల షేరింగ్ కసరత్తులు, అభ్యర్థుల ఎంపికల్లో బిజీబిజీగా ఉన్నాయి. అధికార కూటమిలో సీట్ల షేరింగ్ ఇప్పటికే పూర్తి కాగా, ప్రతిపక్ష కూటమిలో ఇంకా కసరత్తు జరుగుతోంది. తొలి దశ పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్‌ల (చీశీఎఱఅఫ్ఱశీఅం) దాఖలుకు ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉన్నాయి. అయినా ఎన్డీయే, మహాఘట్బంధన్ కూటమిలు ఇంకా అభ్యర్థుల జాబితాలు ప్రకటించలేదు. అధికార కూటమిలోని జేడీయూ కూడా ఇంకా అభ్యర్థుల జాబితాను ప్రకటించినప్పటికీ.. పొత్తులో భాగంగా తన సిట్టింగ్ స్థానమైన గోపాల్‌పూర్‌ను బీజేపీకి వదిలేసింది. దాంతో గోపాల్‌పూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీయూ ఎమ్మెల్యే గోపాల్ మండల్ మనస్తాపానికి గురయ్యారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అడిగేందుకు మంగళవారం ఉదయం ఆయన సీఎం నితీశ్ నివాసానికి వెళ్లగా.. అప్పాయింట్‌మెంట్ లేదన్న కారణంతో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించలేదు.

# కారుకు ఓటేస్తేనే హైడ్రా ఆగడాలను అడ్డుకోవచ్చు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మాగంటి కుటుంబానికి అండగా ఉంటామన్న గులాబీ శ్రేణులు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంతో రేవంత్‌రెడ్డికి దిమ్మతిరిగే షాక్ ఇవ్వాలి
- మాగంటి అభిమానులతో కిక్కిరిసిన ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ప్రజలిచ్చే తీర్పుతో కాంగ్రెస్ ఢిల్లీ అధిష్ఠానం అదిరేలా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి గోపీనాథ్‌కు నిజమైన నివాళులర్పించాలని గులాబీ శ్రేణులు, మాగంటి అభిమా నులకు పిలుపునిచ్చారు. రహమత్ నగర్‌లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి హైదరాబాద్ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయేలా చేయాలని శ్రేణులకు సూచిం చారు. పదేండ్ల తెలంగాణలో మాగంటి చేసిన అభివృద్ధిని చూసి సునీతకు ఓటేయాలని కోరారు. ఆరు గ్యారెంటీల పేరుతో మోస పోయిన ప్రతి తెలంగాణ ఆడబిడ్డలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంతో రేవంత్‌రెడ్డికి దిమ్మతిరిగే షాక్ ఇవ్వాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్‌నేత హరీశ్ రావు పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు, వాటర్, కరెంట్ బిల్లులు బంద్ కావా లంటే బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని గులాబీ శ్రేణులకు సూచించారు. వేలాదిగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు..జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్ గులాబీ మయమైంది. నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు, మాగంటి గోపీనాథ్ అభిమానులు భారీగా తరలివచ్చారు. రహమత్‌నగర్ వీధులన్నీ గులాబీ జెండాలతో రెపరెపలాడాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ఎస్పీఆర్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన నాయకుడి కుటుంబానికి అండగా ఉంటామంటూ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీల నుంచి మాగంటి అభిమానులు తరలివచ్చారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. పదేండ్ల పాటు తమకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించిన మాగంటికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో ఘనమైన నివాళులు అర్పిస్తామని తేల్చి చెప్పారు. అదేవిధంగా మాగంటి గెలుపును కాంక్షిస్తూ కార్యకర్తల సమాశానికి రాష్ట్రం నలుమూలల నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు.

**వేలాదిగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు..** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్ గులాబీ మయమైంది. నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు, మాగంటి గోపీనాథ్ అభిమానులు భారీగా తరలివచ్చారు. రహమత్‌నగర్ వీధులన్నీ గులాబీ జెండాలతో రెపరెపలాడాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ఎస్పీఆర్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన నాయకుడి కుటుంబానికి అండగా ఉంటామంటూ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీల నుంచి మాగంటి అభిమానులు తరలివచ్చారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. పదేండ్ల పాటు తమకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించిన మాగంటికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో ఘనమైన నివాళులు అర్పిస్తామని తేల్చి చెప్పారు. అదేవిధంగా మాగంటి గెలుపును కాంక్షిస్తూ కార్యకర్తల సమాశానికి రాష్ట్రం నలుమూలల నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు.

# "సొంత చెల్లెకు న్యాయం చేయలేని కేటీఆర్..

- మాగంటి ఫ్యామిలీకి ఎలా న్యాయం చేస్తారు..?"



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి చేసుకునే అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలకు వచ్చిందన్నారు. పక్కా లోకల్ అయిన నవీన్ యాదవ్.. మీ కష్టసుఖాల్లో భాగం పంచుకునే వ్యక్తి అని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం చేసే అవకాశం ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసం.. ప్రజాసేవ కోసం ఎన్నికల బరిలో నిలిచారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ.. ప్రజల మనోభావాలను ప్రాంత అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. "పీజేఆర్(పి. జనార్ధన్ రెడ్డి) అంటే బ్రాండ్ అంబాసిడర్ అలాంటి పీజేఆర్ మరణిస్తే వచ్చిన ఉప ఎన్నికల్లో ఆ కుటుంబం మీద టీఆర్ఎస్ 2008 లో అభ్యర్థిని నిలబెట్టింది. అంత పెద్ద మహా నాయకుడైన పీజేఆర్ పై పోటీ తీసుకొచ్చి సాంప్రదాయాలను తుంగలో తొక్కింది. తెలంగాణ కోసం ఫైట్ చేసిన నాయకుడి కుటుంబంపై కేసీఆర్ నాడు పోటీ పెట్టారు. 2008లో ఉప ఎన్నికల్లో విష్ణువర్ధన్ రెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నా కేసీఆర్ కనికరించలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే వారి కుటుంబ సభ్యులపై పోటీ నిలిపింది టీఆర్ఎస్. దివంగత నేతల కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నా కేసీఆర్ ఎన్నికల్లో పోటీ పెట్టారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు సానుభూతితో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "కాంగ్రెస్.. ప్రజల మనోభావాలను ప్రాంత అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తుంది. పక్కా లోకల్ అయిన నవీన్ యాదవ్.. మీ కష్టసుఖాల్లో భాగం పంచుకునే వ్యక్తి. విదేశాల్లో ఉద్యోగం చేసే అవకాశం ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసం.. ప్రజాసేవ కోసం ఎన్నికల బరిలో నిలిచారు. కాంగ్రెస్ గుర్తుపై ఓటేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి. పీజేఆర్ మరణంతో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి తెచ్చుకుందాం. ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తోంది. హైదరాబాద్ అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది" అని మంత్రి సీతక్క తెలిపారు. "పేదల కడుపునిండా అన్నం తినేందుకు ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తున్నాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వేల కోట్లు ఇప్పిస్తున్నాం. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేస్తున్నాం. నవీన్ యాదవ్ గెలవడం పక్కా.. జూబ్లీహిల్స్ గల్లీల రూపురేఖలు మార్చడం పక్కా. ఒక్క అవకాశం నవీన్ కుమార్ యాదవ్ కు ఇవ్వండి మీకు సేవకుడిగా పనిచేస్తారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999